Media Coverage on ICONIC Exhibition inauguration on 03-05-2022

# తీరంలో ఆకట్టుకుంటున్న ఎగ్జిబిషన్



ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న పోర్టు డిప్యూటీ చైర్మన్ దుర్గేశ్‌కుమార్

బీచ్ రోడ్డు, మే 3: కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా పోర్టు షిప్పింగ్, జల ర వాణాశాఖ ఆధ్వర్యంలో మంగళ వారం సాయంత్రం బీచ్‌రోడ్డులోని విశ్వ ప్రియ ఫంక్షన్ హాల్ ఎదురుగా వున్న ప్రాంగణంలో 'ఐకానిక్ వీక్' అనే నినాదంతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ అందరినీ ఆకట్టుకుం టుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పోర్టు డెప్యూటీ చైర్మన్ దుర్గేశ్‌కుమార్ మాట్లాడుతూ పీఎం మోదీ ఆదేశాల మేరకు ఈ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఇందులో భాగంగా సందర్శకులకు విశా ఖపట్నం పోర్టు పురోగతి, అభివృద్ధి కార్యకలాపాలపై అవగాహన కల్పించడంతో పాటు ఎగుమతులు, దిగుమతులకు సంబంధించిన సామగ్రిని, నౌకాయానంలో వినియోగించే వివిధ పరికరాలను ప్రదర్శనకు ఉంచామన్నారు. ఈ ఎగ్జిబిషన్ ఈ నెల ఐదో తేదీ వరకు వుంటుందని, నగరవాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, వివిధ విభాగాధిపతులు, తదితరులు పాల్గొన్నారు.

Media Coverage on ICONIC Exhibition inauguration on 03-05-2022

# ఆకట్టుకున్న ఐకానిక్ ఎగ్జిబిషన్



విశాఖపట్నం,మే3(ప్రభన్యూస్): భారత ప్రభుత్వం చేపట్టిన ఆజాది కా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా, కేంద్ర పోర్టులు షిప్పింగ్ జల రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 30వ తేదీ నుంచి మే 8వ తేదీ వరకు ఐకానిక్ వీక్ నిర్వహించనున్నారు.దీనిలో భాగంగానే విశాఖపట్టణం పోర్ట్ అథారిటీ పోర్టుల పురోగతి, అభివృద్ధి పై ఒక ఎగ్జిబిషన్‌ను మంగళవారం ఆర్కే బీచ్‌లో ఏర్పాటు చేశారు. ఈ ఎగ్జిభిషన్ కార్యక్రమాన్ని విశాఖపట్నం పోర్టు అథారిటీ చైర్మన్ కే. రామ్మోహన్‌రావు ప్రారంభించారు. ప్రజలకు పోర్ట్‌లో జరుగుతున్న కార్యకలాపాలపై అవగాహన కల్పించే విధంగా ఎగుమతులు, దిగుమతులకు సంబంధించిన మెటీరియల్స్‌ను నౌకాయాన రంగంలో వినియోగించే వివిధ పరికరాలను ఎగ్జిబిషన్లో ఉంచారు. ఈ ఎగ్జిబిషన్ 5వ తేదీ వరకూ ప్రజలకోసం అందుబాటులో ఉంచుతున్నామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పోర్టు యాజమాన్యం కోరింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ చైర్మన్ దుర్గేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, విభాగాధిపతులు, ఉన్నతాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

Media Coverage on ICONIC Exhibition inauguration on 03-05-2022



# ఆర్కే బీచ్‌లో పోర్టు ఎగ్జిబిషన్

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం: భారత ప్రభుత్వం చేపట్టిన ఆజాదీ కా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా, కేంద్ర పోర్టులు షిప్పింగ్ మరియు జల రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 30వ తేదీ నుంచి మే 8వ తేదీ వరకు ఐకానిక్ వీక్ చేపట్టింది. ఇందులో భాగంగా విశాఖపట్టణం పోర్ట్ అథారిటీ పోర్టుల పురోగతి మరియు అభివృద్ధి పైన ఎగ్జిబిషన్ మంగళవారం ఆర్కే బీచ్‌లో ఏర్పాటు చేసింది. విశాఖపట్నం పోర్టు అథారిటీ చైర్మన్ కె. రామ్మోహన్‌రావు ఈ ఎగ్జిబిషన్‌ను పారంభించారు. పోర్ట్‌లో జరుగుతున్న కార్యకలాపాలపై అవగాహన కల్పించేలా ఎగుమతులు దిగుమతులకు సంబంధించిన మెటీరియల్‌ను, నౌకాయాన రంగంలో వినియోగించే వివిధ పరికరాలను, ఎగ్జిబిషన్లో ఉంచారు. ఎగ్జిబిషన్ 5వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పోర్టు యాజమాన్యం కోరుతోంది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చైర్మన్ దుర్గేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, విభాగాధిపతులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు

Media Coverage on ICONIC Exhibition inauguration on 03-05-2022



Visitors browsing through the exhibits of VPA in Visakhapatnam on Tuesday

# Exhibition to bring people closer to VPA

HANS NEWS SERVICE
VISAKHAPATNAM

AS a part of the week-long 'Azadi ka Amrit Mahotsav,' Visakhapatnam Port Authority organised an exhibition on Tuesday at RK Beach.

The exhibition highlighted Visakhapatnam Port's progress and development in the past 75 years.

The platform aided in making the general public aware of the export and import of the cargo handled along with the equipment used in ships, among others in the port.

Chairman of VPA K. Rama Mohana Rao inaugurated the fair. The programme was witnessed by deputy chairman of the port Durgesh Kumar Dubey, secretary T Venu Gopal, along with HoDs, officials and employees.

The exhibition will be open for the public at the parking space opposite Vishwapriya function hall on the beach road till May 5 from 9 a.m. to 9 p.m. The Visakhapatnam Port Authority appeals to the people to visit the venue and get educated regarding port activities.

Media Coverage on ICONIC Exhibition inauguration on 03-05-2022

# నౌకాయాన పరికరాల ప్రదర్శన

పెదవాల్తేరు, న్యూస్‌టుడే : విశాఖ పోర్టు ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ కార్యకలాపాలపై ప్రజలకు అవగాహన అవసరమని పోర్టు డిప్యూటీ ఛైర్మన్ దుర్గేష్‌కుమార్ అన్నారు. ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా మంగళవారం సాయంత్రం పోర్టు



**సామగ్రిని పరిశీలిస్తున్న అధికారులు**

ఆధ్వర్యంలో బీచ్‌రోడ్డు విశ్వప్రియ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. నౌకాయాన రంగంలో వినియోగించే పరికరాలు, ఇతర రక్షణ సామగ్రిని ప్రదర్శనలో ఉంచారు. ఈనెల 5 వరకు కొనసాగే ప్రదర్శనను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సంస్థ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆకట్టుకుంటున్న పోర్టు ఎగ్జిబిషన్



ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న దుర్గేష్ కుమార్




పోర్ట్ ద్వారా ఎగుమతులు, దిగుమతులు చేసే పరికరాలు

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు): విశాఖ పోర్టు నిర్వహణ, సేవల పాత తరం వారికి తెలుసు.. కానీ నేటి తరం యువతకు తెలియజెప్పే అవసరం ఎంతైనా ఉందని పోర్టు ట్రస్ట్ డిప్యూటీ చైర్మన్ దుర్గేష్ కుమార్ అన్నారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జల రవాణా శాఖ ఆదేశాలు మేరకు ఏప్రిల్ 30వ తేదీ నుంచి ఈ నెల 8వ తేదీ వరకు ఐకానిక్ వీక్ నిర్వహిస్తున్నారు. ఈ వీక్‌లో భాగంగా సోమవారం బీచ్‌రోడ్డులో పోర్టు ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన దుర్గేష్ కుమార్ మాట్లాడుతూ విశాఖ పోర్టులో ఎగుమతులు, దిగుమతులు చేస్తున్న మెటీరియల్‌ను, గతంలో నౌకాయాన రంగంలో వినియోగించే వివిధ పరికరాలను ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించామన్నారు. 5వ తేదీ వరకు నిర్వహించే ఈ ఎగ్జిబిషన్ ప్రజలు సందర్శించి పోర్ట్ గురించి తెలుసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పోర్ట్ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# Vizag Ports launch expo on 'Iconic Week'

EXPRESS NEWS SERVICE
@ Visakhapatnam

IN connection with the Iconic Week, which was decided to be organised by the Ministry of Ports, Shipping and Waterways from April 30 to May 8, the Visakhapatnam Port Authority on Tuesday organised an exhibition depicting the port's progress and developments in the past 75 years, on RK Beach. K Ramamohana Rao, IAS, chairman, VPA, inaugurated the exhibition.

The export and import cargo handled, along with the equipment used in ships, has been exhibited.

Durgesh Kumar Dubey, IRTS, Dy Chairman, T Venugopal, Secretary, VPA, along with HoDs, Dy HoDs, officials and employees took part in the exhibition.

The exhibition will end on Wednesday.

Media Coverage on ICONIC Exhibition inauguration on 03-05-2022

# VPA organises exhibition

SPECIAL CORRESPONDENT
VISAKHAPATNAM

Viakhapatnam Port Authority organised an exhibition here on Tuesday.

The exhibition showcased pictures and various equipment used by the port in the last 75 years.

The exhibition was inaugurated by K. Ramamohana Rao, Chairman,VPA, at RK Beach. The exhibition, will be open to the public up to May 5.



# ఆర్కే బీచ్‌లో పోర్టు ఎగ్జిబిషన్

**విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం:** భారత ప్రభుత్వం చేపట్టిన ఆజాది కా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా, కేంద్ర పోర్టులు షిప్పింగ్ మరియు జల రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 30వ తేదీ నుంచి మే 8వ తేదీ వరకు ఐకానిక్ వీక్ చేపట్టింది. ఇందులో భాగంగా విశాఖపట్టణం పోర్ట్ అథారిటీ పోర్టుల పురోగతి మరియు అభివృద్ధి పైన ఎగ్జిబిషన్ మంగళవారం ఆర్కే బీచ్‌లో ఏర్పాటు చేసింది. విశాఖపట్నం పోర్టు అథారిటీ చైర్మన్ కె. రామ్మోహన్రావు ఈ ఎగ్జిబిషన్‌ను పారంభించారు. పోర్ట్‌లో జరుగుతున్న కార్యకలాపాలపై అవగాహన కల్పించేలా ఎగుమతులు దిగుమతులకు సంబంధించిన మెటీరియల్‌ను, నౌకాయాన రంగంలో వినియోగించే వివిధ పరికరాలను, ఎగ్జిబిషన్లో ఉంచారు. ఎగ్జిబిషన్ 5వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పోర్టు యాజమాన్యం కోరుతోంది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చైర్మన్ దుర్గేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, విభాగాధిపతులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు

జగన్మోహనరెడ్డి

వి.శ్యాంసుందర్‌నాయుడు తదితరులున్నారు.

# ఆర్కేబీచ్‌లో పోర్టుల పురోగతి, అభివృద్ధిపై ఎగ్జిబిషన్ ప్రారంభం



**విశాఖపట్నం, మే 2, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆజాది క అమృత్ మహోత్సవంలో భాగంగా కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జల రవాణా శాఖ ఆధ్వర్యంలో ఐకానిక్ వారోత్స వాలు సందర్భంగా మంగళవారం ఆర్కేబీచ్‌లో విశాఖ పోర్టు అథారిటీ పోర్టుల పురోగతి, అభివృద్ధిపై ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ ఎగ్జిబిషన్‌ను విశాఖ పోర్టు చైర్మన్ రామ్మోహనరావు ప్రారంభించారు. పోర్టులో జరుగుతున్న కార్యకలాపాలపై అవగాహన కల్పించే విధ:గా ఎగుమతులు, దిగుమతులకు సంబంధించిన మెటీరియల్స్‌ను నౌకాయాన రంగంలో వినియోగించే వివిధ పరికరాలను ఎగ్జిబిషన్ వుంచారు. ఈ ఎగ్జిబిషన్ 5వ తేదీ వరకు ప్రజల కోసం వుంటోందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పోర్టు యాజమాన్యం కోరింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చైర్మన్ దుర్గేష్ కుమార్, కార్యదర్శి వేణుగోపాల్, విభాగాధిపతులు, ఉన్నతాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.